BIBLE Nestam

Disciples of JESUS

# ఆదికాండము

## అధ్యాయము 1

## పరిశుద్ధ గ్రంథము

www.TeluguBibleStudy.com

# అధ్యాయము 1

**1:1** ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను.

**1:2** భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను; చీకటి అగాధ జలముపైన
కమ్మియుండెను; దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను.

**1:3** దేవుడు వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను.

**1:4** వెలుగు మంచిదైనట్టు దేవుడు చూచెను; దేవుడు వెలుగును చీకటిని వేరుపరచెను.

**1:5** దేవుడు వెలుగునకు పగలనియు, చీకటికి రాత్రి అనియు పేరు పెట్టెను. అస్తమయమును
ఉదయమును కలుగగా ఒక దినమాయెను.

# అధ్యాయము 1

**1:6** మరియు దేవుడు జలముల మధ్యనొక విశాలము కలిగి ఆ జలములను ఈ జలములను
వేరుపరచునుగాకని పలికెను.

**1:7** దేవుడు ఆ విశాలము చేసి విశాలము క్రింది జలములను విశాలము మీది జలములను
వేరుపరపగా ఆ ప్రకారమాయెను.

**1:8** దేవుడు ఆ విశాలమునకు ఆకాశమని పేరు పెట్టెను. అస్తమయమును ఉదయమును
కలుగగా రెండవ దినమాయెను.

# అధ్యాయము 1

**1:9** దేవుడు ఆకాశము క్రిందనున్న జలములొకచోటనే కూర్చబడి ఆరిన నేల కనబడును
గాకని పలుకగా ఆ ప్రకారమాయెను.

**1:10** దేవుడు ఆరిన నేలకు భూమి అని పేరు పెట్టెను, జలరాశికి ఆయన సముద్రములని పేరు
పెట్టెను, అది మంచిదని దేవుడు చూచెను.

**1:11** దేవుడు గడ్డిని విత్తనములిచ్చు చెట్లను భూమిమీద తమ తమ జాతి ప్రకారము తమలో
విత్తనములుగల ఫలమిచ్చు ఫలవృక్షములను భూమి మొలిపించుగాకని పలుకగా ఆ
ప్రకారమాయెను.

# అధ్యాయము 1

**1:12** భూమి గడ్డిని తమ తమ జాతి ప్రకారము విత్తనములిచ్చు చెట్లను, తమ తమ జాతి
ప్రకారము తమలో విత్తనములుగల ఫలవృక్షములను మొలిపింపగా అది మంచిదని
దేవుడు చూచెను

**1:13** అస్తమయమును ఉదయమును కలుగగా మూడవ దినమాయెను.

**1:14** దేవుడు పగటిని రాత్రిని వేరుపరచునట్లు ఆకాశ విశాలమందు జ్యోతులు
కలుగునుగాకనియు, అవి సూచనలను కాలములను దిన సంవత్సరములను
సూచించుటకై యుండుగాకనియు,

# అధ్యాయము 1

**1:15** భూమిమీద వెలుగిచ్చుటకు అవి ఆకాశ విశాలమందు జ్యోతులై యుండుగాకనియు
పలికెను; ఆ ప్రకారమాయెను.

**1:16** దేవుడు ఆ రెండు గొప్ప జ్యోతులను, అనగా పగటిని ఏలుటకు పెద్ద జ్యోతిని రాత్రిని
ఏలుటకు చిన్న జ్యోతిని నక్షత్రములను చేసెను.

**1:17** భూమిమీద వెలుగిచ్చుటకును

**1:18** పగటిని రాత్రిని ఏలుటకును వెలుగును చీకటిని వేరుపరచుటకును దేవుడు ఆకాశ
విశాలమందు వాటినుంచెను; అది మంచిదని దేవుడు చూచెను.

## అధ్యాయము 1

1:19 అస్తమయమును ఉదయమును కలుగగా నాలుగవ దినమాయెను.

1:20 దేవుడు జీవముకలిగి చలించువాటిని జలములు సమృద్ధిగా పుట్టించును గాకనియు,
పక్షులు భూమిపైని ఆకాశ విశాలములో ఎగురును గాకనియు పలికెను.

1:21 దేవుడు జలములలో వాటి వాటి జాతి ప్రకారము జలములు సమృద్ధిగా పుట్టించిన
మహా మత్స్యములను, జీవముకలిగి చలించువాటినన్నిటిని, దాని దాని జాతి ప్రకారము
రెక్కలుగల ప్రతి పక్షిని సృజించెను. అది మంచిదని దేవుడు చూచెను.

## అధ్యాయము 1

**1:22** దేవుడు మీరు ఫలించి అభివృద్ధిపొంది సముద్ర జలములలో నిండి యుండుడనియు, పక్షులు భూమిమీద విస్తరించునుగాకనియు, వాటిని ఆశీర్వదించెను.

**1:23** అస్తమయమును ఉదయమును కలుగగా అయిదవ దినమాయెను.

**1:24** దేవుడు వాటి వాటి జాతి ప్రకారము జీవముగల వాటిని, అనగా వాటి వాటి జాతి ప్రకారము పశువులను పురుగులను అడవి జంతువులను భూమి పుట్టించుగాకని పలికెను; ఆ ప్రకారమాయెను.

# అధ్యాయము 1

**1:25** దేవుడు ఆ యా జాతుల ప్రకారము అడవి జంతువులను, ఆ యా జాతుల ప్రకారము
పశువులను, ఆ యా జాతుల ప్రకారము నేలను ప్రాకు ప్రతి పురుగును చేసెను. అది
మంచిదని దేవుడు చూచెను.

**1:26** దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పన నరులను చేయుదము; వారు
సముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి
జంతువును ఏలుదురుగాకనియు పలికెను.

# అధ్యాయము 1

1:27 దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను.

1:28 దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను.

1:29 దేవుడు ఇదిగో భూమిమీదనున్న విత్తనములిచ్చు ప్రతి చెట్టును విత్తనములిచ్చు వృక్షఫలముగల ప్రతి వృక్షమును మీకిచ్చియున్నాను; అవి మీకాహారమగును.

# అధ్యాయము 1

**1:30** భూమిమీదనుండు జంతువులన్నిటికిని ఆకాశ పక్షులన్నిటికిని భూమిమీద ప్రాకు
సమస్త జీవులకును పచ్చని చెట్లన్నియు ఆహారమగునని పలికెను. ఆ ప్రకారమాయెను.
**1:31** దేవుడు తాను చేసినది యావత్తును చూచినప్పుడు అది చాలమంచిదిగ నుండెను.
అస్తమయమును ఉదయమును కలుగగా ఆరవ దినమాయెను.